క్లుప్తంగా

రోడ్డు పనుల పరిశీలన



నవీపేట : మండలంలోని నాళేశ్వర్‌లో రోడ్డు పనులను రోడ్డు భవనాల శాఖ అధికారులు గురువారం పరిశీలించారు. శివాజీ విగ్రహం నుంచి శివాలయం వరకు కొనసాగుతున్న పనులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఆర్‌అండ్‌బీ ఎస్‌ఈ రాజేశ్వర్‌రెడ్డి, ఈఈ సురేష్, డీఈఈ మోహన్, సర్పంచ్ ద్యాగ సరిన్ పాల్గొన్నారు.

షాదీఖానా నిర్మాణానికి భూమిపూజ



వర్ని : మండలంలోని జాకోరాలో రూ.25 లక్షలతో నిర్మించనున్న షాదీ ఖానా నిర్మాణానికి గురువారం బీఆర్‌ఎస్ బాన్సువాడ నియోజకవర్గ ఇన్‌చార్జి పోచారం సురేందర్ రెడ్డి భూమి పూజ చేశారు. శంకోరలో వ్యక్తిగత డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సురేందర్‌రెడ్డి ప్రారంభించారు. మేక వీర్రాజు, నామాల సాయిబాబా, బుజ్జి, దత్తు, గణేష్,హైమద్ పాల్గొన్నారు.

బోగస్ ఓట్లను తొలగించాలి



బోధన్‌టౌన్: బోధన్‌లో నమోదైన బోగస్ ఓట్లపై సమగ్ర విచారణ చేసి తక్షణమే తొలగించాలని పీసీసీ డెలిగేట్ గంగాశంకర్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. పక్క రాష్ట్రాల నుంచి కొందరు ప్రజలు సంక్షేమ పథకాల కోసం వస్తే, కొన్ని పార్టీలు రాజకీయ స్వార్థం కోసం పట్టణంలోని పలు వార్డుల్లో ఓటర్లుగా నమోదు చేశారన్నారు. ఆచన్‌పల్లి, శక్కర్‌నగర్ కాలనీల్లోని పోలింగ్ బూత్‌లతో పాటు ఇతర బూత్‌ల్లో బోగస్ ఓట్లు 800 వరకు నమోదు అయ్యాయని ఆరోపించారు. భారత్ జోడో యాత్ర తలపెట్టి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా తలపెట్టిన పాదయాత్ర వర్షాలతో వాయిదా వేశామన్నారు. అనంతరం జోడో యాత్రలో చురుకుగా పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్త ఇనాయత్ అలీని సన్మానించారు. పాషా మోయినొద్దీన్, హరికాంత్ చారీ, నాగేశ్వర్ రావు, మందర్న రవి, హన్మంతరావు, తలారి నవీన్ పాల్గొన్నారు.

'పేదలపై భారం మోపుతున్న కేంద్రం'

ఆర్మూర్‌టౌన్ : కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారులకు రాయితీలను ఇస్తూ పేదలపై ధరల భారం మోపుతుందని సీపీఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లపు వెంకటేష్ అన్నారు. పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ధర్నా నిర్వహించారు. కుతాడి ఎల్లయ్య, తోగాటి భూమేశ్వర్, రవి, సిద్ధల, నాగరాజు, అశోక్, రాజు, చిన్నయ్య పాల్గొన్నారు.

మల్లన్న ఆలయానికి భూమి విరాళం



కమ్మర్‌పల్లి : మండలంలోని చౌట్‌పల్లిలో నిర్మించే మల్లన్న దేవాలయం కోసం స్థానిక రైతుబంధు గ్రామ కోఆర్డినేటర్ కొమ్ముల రాజేందర్‌రెడ్డి తన వ్యవసాయ భూమిని విరాళం అందజేశారు. గురువారం గొల్ల యాదవ సంఘం ప్రతినిధి పేరిట నాలుగు గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేయించి పత్రాలను కుల సంఘం సభ్యులకు అందజేశారు. కమ్మర్‌పల్లి, చౌట్‌పల్లి సొసైటీ చైర్మన్లు రేగుంట దేవేందర్, కుంట ప్రతాప్‌రెడ్డి, సర్పంచ్ మారు శంకర్, నాయకులు నవీన్‌గౌడ్, మోహన్, ముత్తెన్న, శ్రీధర్, రంజిత్ పాల్గొన్నారు.

నూతన పాఠశాల భవనం నిర్మించాలి



రుద్రూర్ : కోటగిరిలో శిథిలావస్థకు చేరిన రచ్చగల్లి ప్రాథమిక పాఠశాల భవనం తొలగించి, నూతన గ దులు నిర్మించాలని సీపీఐ మండల కార్యదర్శి విఠ ల్ గౌడ్ డిమాండ్ చేశారు. పాఠశాల పైకప్పు పెచ్చులూడుతోందని, వర్షాకాలంలో వర్షపు నీరు స్లాబ్, గోడల నుంచి రావడంతో భవనం దెబ్బతింటోంద న్నారు. గంగాధర్, రాజు, లక్ష్మణ్ పాల్గొన్నారు.

గోకుల కృష్ణ.. గోపాల కృష్ణ



దూపల్లిలో ఉట్టి కొడుతున్న యువకులు



బాల్కొండలో కృష్ణ మందిరం వద్ద ఉట్టికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్తులు



కందకుర్తిలో శ్రీకేశవ శిశుమందిర్ విద్యార్థులు



ఆర్మూర్, బాల్కొండ, బోధన్ నియోజకవర్గాల్లో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి ఘనంగా జరుపుకున్నారు. ఆ బాల గోపాలుడికి ఆబాలగోపాలం ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణ మందిరాల్లో భక్తుల సందడి నెలకొంది. మహిళలు తమ పిల్లలను గోపిక, కృష్ణుడి వేషంలో అలంకరించి మురిసిపోయారు. పలు గ్రామాల్లో యువకులు ఉట్టి కొట్టారు. – సాక్షి, నెట్‌వర్క్



చందూర్‌లో ..



ఆర్మూర్ విజేత డిగ్రీ కళాశాలలో ..



రుద్రూర్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో..



జాన్వి, సాలంపాడ్



నాగేంద్రనగర్‌లో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



ఆర్మూర్ లోటస్ స్మార్ట్ పాఠశాలలో ..



ఆలూర్‌లో చిన్నికృష్ణుడి వేషధారణలో చిన్నారి

కేసీఆర్‌కు మద్దతుగా నిలవాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మంత్రి ప్రశాంత్‌రెడ్డి



వేణుగోపాలస్వామి ఆలయంలో పూజలు..

మంత్రి ప్రశాంత్‌రెడ్డి

వేల్పూర్ : తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, అభివృద్ధి పథంలో నడిపిస్తున్న సీఎం కేసీఆర్‌కు ప్రజలంతా మద్దతుగా నిలవాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. గురువారం వేల్పూర్‌లోని ఆయన క్యాంపు కార్యాలయంలో వేల్పూర్ మండలం అంక్సాపూర్, బాల్కొండ మండలం జలాల్‌పూర్ బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి అయన కండువాలు కప్పి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ ప్రజలంతా తన కుటుంబ సభ్యులేనని పేర్కొన్నారు. నియోజకవర్గంలో కుల సంఘాల భవనాలకు రూ.100 కోట్లు వెచ్చించినట్లు చెప్పారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు

కృష్ణాష్టమిని పురస్కరించుకొని గురువారం మంత్రి ప్రశాంత్‌రెడ్డి దంపతులు వేల్పూర్‌లోని వేణుగోపాలస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. శ్రీకృష్ణ భగవానుడి కృపతో కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని మంత్రి ఆకాంక్షించారు.

పనులు నాణ్యతతో చేపట్టాలి

నందిపేట్ : మండల కేంద్రంలో చేపడుతున్న డివైడర్, సెంట్రల్ లైటింగ్ పనులను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. పనులు నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆంధ్రనగర్‌లోని ఇంద్రనగర్ కాలనీ వాసులు ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు.

శ్రీకృష్ణ మందిరంలో పూజలు

శ్రీ కృష్ణాష్టమిని పురస్కరించుకొని మండలంలోని తల్వేద శ్రీకృష్ణ దేవాలయంలో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు చిన్నారులతో కలిసి ఉట్టి కొట్టే కార్యక్రమంలో పాల్గొని సందడి చేశారు. అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి, జెడ్పీటీసీ ఎర్రం యమునా ముత్యం, ముచ్చర్ల సాగర్, శ్రీనివాస్ గౌడ్, సిలిండర్ లింగం, సయ్యద్ హుస్సేన్, బొంకం రంగారెడ్డి పాల్గొన్నారు.

మినీ ట్యాంక్‌బండ్ పనుల పరిశీలన



తల్వేదలో కృష్ణాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఆర్మూర్ : ఆర్మూర్‌లోని మల్లారెడ్డి చెరువు కట్టపై నిర్మిస్తున్న మినీ ట్యాంకుబండ్ పనులను ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. ట్యాంక్‌బండ్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా కాంట్రాక్టరుకు సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్, పూజ నరేందర్, పండిత్ ప్రేమ్, పోల సుధాకర్, ఖాందేశ్ శ్రీనివాస్, రింగుల భూషణ్, సుంకరి రవి పాల్గొన్నారు.

సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

రెంజల్/నవీపేట: తండాల రోడ్లకు నిధులు మంజూరు చేయడంతో సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే షకీల్ చిత్రపటాలకు రెంజల్ మండలం బాగేపల్లి, నవీపేటలో గురువారం పాలాభిషేకం చేశారు. సర్పంచ్ పాముల సాయిలు, సాయిబాబగౌడ్, సుదర్శన్, శోభన్, అంబర్ సింగ్, అర్జున్, కిషన్, గణేష్ పాల్గొన్నారు.



నవీపేటలో పాలాభిషేకం చేస్తున్న నాయకులు

స్పీకర్‌కు మద్దతుగా తీర్మానం

రుద్రూర్ : మండలంలోని రాయకూర్‌లో వివిధ కుల సంఘాల సభ్యులు గురువారం బాన్సువాడ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి పోచారం శ్రీనివాస్‌రెడ్డికి మద్దతు ప్రకటిస్తున్నట్లు తీర్మానం చేశారు. తీర్మాన ప్రతిని బాన్సువాడలో స్పీకర్‌కు అందచేశారు. సర్పంచ్ బేగరి గంగారాం, ఉప సర్పంచ్ పందిరోళ్ల గంగారాం, పి లక్ష్మయ్య, గోవిందరావు పటేల్, కాటే సంతోష్, ఎర్రోల్ల పోశెట్టి, బాబూరావు, సాయిలు, గంగారాం ఉన్నారు.



తీర్మానం ప్రతిని అందచేస్తున్న నాయకులు

పసుపు బోర్డును స్వాగతిస్తున్నాం

ఆర్మూర్‌టౌన్ : పసుపు బోర్డు తీసుకు రావడాన్ని స్వాగతిస్తున్నామని ఆర్మూర్ డివిజన్ రైతు జేఏసీ నాయకులు ప్రభాకర్, దేగాం యాదగౌడ్, మంథని, గంగారాం అన్నారు. పట్టణంలోని కుమార్ నారాయణ భవన్‌లో ఆర్మూర్ డివిజన్ రైతు జేఏసీ నాయకులు సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పసుపు బోర్డు, పసుపు శుద్ధి కర్మాగారం ఇస్తున్నట్లు రాతపూర్వకంగా జీవో ఇచ్చిన రోజు మాత్రమే నమ్ముతామన్నారు. నాయకులు దేవారం, సుర్బిర్యాల్ లింగారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రైతు జేఏసీ నాయకులు

వీహెచ్‌పీ ఆవిర్భావ దినోత్సవం



ఆర్మూర్‌టౌన్ : విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద గురువారం జెండా ఎగురవేశారు. వీహెచ్‌పీ నగర అధ్యక్షుడు గంగచరణ్, గాజుల దయానంద్, డీజే శ్రీధర్, నిఖిల్, కత్తి శ్రీనివాస్, బబ్లు, మణిదీప్, చరణ్, సాగర్, సాయి పాల్గొన్నారు.

సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



పెర్కిట్: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలను చైతన్యపరుస్తూ చేస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ రమేష్ సిబ్బందికి సూచించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని మామిడిపల్లిలో చేపడుతున్న సర్వేను ఆయన గురువారం పరిశీలించారు. సబ్ యూనిట్ అధికారి సాయి, ఆరోగ్య కార్యకర్తలు జక్కుల మోహన్, ఆనంద్, ఆశావర్కర్లు శిరీష, సుభద్ర పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర

సాక్షి, నెట్‌వర్క్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన భారత్ జోడోయాత్ర మొదలై ఏడాది పూర్తయిన సందర్భంగా మండల కేంద్రాలు, గ్రామాల్లో కాంగ్రెస్ నాయకులు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు కోలా వెంకటేష్, మార చంద్రమోహన్, సాయిబాబాగౌడ్, వెంకటేశ్, ముత్యంరెడ్డి, ఇందూర్ చంద్రశేఖర్, కొట్టం మనోహర్, మంద మహిపాల్, పెంట ఇంద్రుడు తదితరులు పాల్గొన్నారు.



ఆర్మూర్‌లో కాంగ్రెస్ నాయకుల ర్యాలీ



డొంకేశ్వర్‌లో..



నందిపేటలో ..



కోటగిరిలో కాగడాల ప్రదర్శన

అఖిల భారత రైతు నాయకుల సమావేశంలో కోటపాటి

పెర్కిట్(ఆర్మూర్) : బెంగళూరులో గురువారం ఇండియన్ కోఆర్డినేషన్ కమిటి ఆఫ్ ఫార్మర్స్, కర్నాటక సంయుక్త రాజ్య రైతు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన అఖిల భారత రైతు నాయకుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆర్మూర్‌కు చెందిన కోటపాటి నర్సింహ నాయుడు పాల్గొన్నారు. కోటపాటి నర్సింహ నాయుడు రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న వ్యవసాయ రంగానికి 24 గంటల విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులు, రైతుబీమా, పంటల కొనుగోలు వంటి పథకాల గురించి సమావేశంలో వివరించారు.



మాట్లాడుతున్న కోటపాటి నర్సింహనాయుడు

గొర్రెల పంపిణీ

మాక్లూర్ : మండలంలోని వద్యాట్‌పల్లిలో పశు వైద్యాధికారి కిరణ్‌దేశ్‌పాండే ఆధ్వర్యంలో సర్పంచ్ రామడోళ్ల సుధా రాజేశ్వర్ గురువారం లబ్ధిదారులకు గొర్రెలను పంపిణీ చేశారు. 12 మందికి గొర్రెలను అందించారు. ఎంపీటీసీ గోవూరు ఒడ్డెన్న, లబ్ధిదారులు అర్ల మనోజ్, నడిపోల్ల నరేష్, ఆశన్న, ఒడ్డెన్న, మల్లేష్, జనార్దన్ పాల్గొన్నారు.

బాల్కొండ : మెండోరా మండలం సోన్‌పేట్‌లో గురువారం లబ్ధిదారులకు గొర్రెలను అందజేశారు. సర్పంచ్ ప్ర కాశ్, పశు వైద్యాధికారి గౌతమ్, కమలాకర్ పాల్గొన్నారు.



వద్యాట్‌పల్లిలో గొర్రెలు పంపిణీ చేస్తున్న అధికారులు

సినిమాలు	తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

స్క్రీన్-1 –	జవాన్ – 09.50, 10.10 జవాన్ (హిందీ)– 4.00
స్క్రీన్-2 –	మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి -10.00, 1.10, 4.20, 7.30, 10.40
స్క్రీన్-3 –	ఖుషి – 11.15, 2.40, 6.05, 9.30 ఖుషి (తెలుగు) 6.05, 9.30
స్క్రీన్-4 –	జైలర్ (తెలుగు)– 11.00, 2.35, జవాన్ (హిందీ)– 6.10, 9.45

సంక్షిప్తం

ఆర్థిక సాయం అందజేత

వేల్పూర్: మండలంలోని కొత్తపల్లి(ఎన్) గ్రామంలో ఇటీవల చెట్టుపై నుంచి పడి గాయపడ్డ ఉడ్నాల సురేష్‌కు ముత్యాల సునీల్‌రెడ్డి రూ.ఐదు వేల ఆర్థిక సాయం అందజేశారు. ఆ నగదును కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి, నాయకులు గురువారం బాధిత కుటుంబానికి అందజేశారు.

నేడు పోతంగల్‌కు స్పీకర్

పోతంగల్ (రుద్రూర్): పోతంగల్ మండల కేంద్రానికి శుక్రవారం స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి వస్తున్నట్టు స్థానిక ప్రజాప్రతినిధులు తెలిపారు. మండల కేంద్రంలో హనుమాన్ మందిర నిర్మాణానికి భూమి పూజ నిర్వహిస్తారని చెప్పారు.

డ్రైవింగ్ లైసెన్స్‌ల అందజేత

మోర్తాడ్: కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ రెడ్డి ఉచితంగా తీయించిన డ్రైవింగ్ లైసెన్స్‌లను దరఖాస్తుదారులకు గురువారం పంపిణీ చేశారు. ఏర్గట్ల మండలం నాగేంద్రనగర్‌లో లెర్నింగ్ డ్రైవింగ్ లైసెన్స్‌లను పంపిణీ చేశారు.

భగవద్గీత పుస్తకాల పంపిణీ



మోర్తాడ్: శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీసత్యానంద మహర్షి భక్త మండలి ఆధ్వర్యంలో విద్యార్థులకు భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేశారు. గురువారం ఆశ్రమంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో శ్రీవిరజానంద తీర్థ స్వామి, శ్రీవిశోక తీర్థ స్వామి ప్రవచనాలు చెప్పారు.

స్నేహితురాలి కూతురి వివాహానికి సాయం



కమ్మర్‌పల్లి : కమ్మర్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1992–93 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ స్నేహితురాలి కూతురు వివాహానికి రూ.లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. తమతో పాటు పదో తరగతి వరకు చదువుకున్న పూజారి రాధిక భర్త సూర్యప్రకాష్ రోడ్డు ప్రమాదంలో మరణించాడు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా ఉండడంతో మిత్రులందరూ కలిసి రూ.లక్ష పోగేశారు. నగదును గురువారం రాధికకు అందజేశారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 20764
90102 86628 (నిజామాబాద్)
94920 10949 (బోధన్, బాన్సువాడ)
95055 08389 (ఆర్మూర్)
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
యం.మధుసూధన్ (ACO) : 9951027699
రాంనాథ్ (నిజామాబాద్ అర్బన్ & రూరల్) : 7997958181
ఎ.శివ (ఆర్మూర్) : 9848956776
పి.కళ్యాణ్ (బోధన్) : 83281 91021
టోల్ ఫ్రీ నెం. : 1800 425 9899